# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ పాలిటెక్నిక్ - 2018

**1.** బయోగ్యాస్ ప్లాంట్ వల్ల కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకొని దానిని ..................... అని పిలుచుకుంటారు ( సి )

ఎ) మహాలక్ష్మీ బి) కళ్యాణ లక్ష్మీ

సి) గృహలక్ష్మీ డి) వరలక్ష్మీ

**2.** అమ్మోనియం సల్ఫేట్ ఎరువులో ఉండే గంధకం శాతం...................... ( డి )

ఎ) 21 బి) 22

సి) 23 డి) 24

**3.** సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (SSP) లో భాస్వరంతో పాటు .................. పోషకాలు ఉంటాయి ( ఎ )

ఎ) Ca, S బి) N, K

సి) Fe, Mn డి) Cu, Zn

**4.** సోయా చిక్కుడు కొరకు నిర్దేశింపబడిన రైజోబియం బాక్టీరియా ( బి )

ఎ) రైజోబియం మెలిలాటి బి) రైజోబియం జపానికం

సి) రైజోబియం ఫెసియోలి డి) రైజోబియం ట్రైఫోలి

**5.** పైరుకు 20 కిలోల భాస్వరాన్ని అందించాలంటే, దానికి కావలసిన సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (SSP) ఎరువు పరిమాణం కిలోలలో ....................... ( డి )

ఎ) 50 బి) 250

సి) 25 డి) 125

**6.** ................ విధానంలో ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది ( ఎ )

ఎ) ఫర్టిగేషన్ బి) బాండ్ ప్లేస్‌మెంట్

సి) పాకెట్ ప్లేస్‌మెంట్ డి) రింగ్ ప్లేస్‌మెంట్

**7.** సమగ్ర పోషక యాజమాన్యంలో భాగం కానిది ఏది? ( సి )

ఎ) వ్యవసాయ వ్యర్థాలు బి) సేంద్రియ ఎరువులు

సి) నేల భౌతిక లక్షణాలు డి) రసాయనిక ఎరువులు

**8.** బంగాళదుంప, పొగాకు పైర్లకు వాడవలసిన పొటాషియం ఎరువు ( బి )

ఎ) KCl బి) $K_2SO_4$

సి) $KNO_3$ డి) $KH_2PO_4$

**9.** వర్షాభావ పరిస్థితులలో పైర్ల పై పిచికారి చేయడానికి వాడే నత్రజని ద్రావణం ................% ( సి )

ఎ) 5 బి) 10

సి) 2 డి) 15

**10.** కాలిఫ్లవర్‌లో తినుటకు ఉపయోగపడే భాగం ( బి )

ఎ) కాడ బి) కర్డ్

సి) నాబ్ డి) హెడ్

**11.** రాకరీలో వాడే మొక్క ( సి )

ఎ) డ్యూరాంత బి) తూజ

సి) కాక్టస్ డి) అస్పరాగస్

**12.** కొబ్బరిలో పిందె రాలుట అరికట్టడం కొరకు వాడు హార్మోను ............ ( సి )

ఎ) 25 పి.పి.యమ్ 2, 4–డి బి) 35 పి.పి.యమ్ ఎన్.ఎ.ఎ

సి) 45 పి.పి.యమ్ 2, 4–డి డి) 55 పి.పి.యమ్. ఎన్.ఎ.ఎ.

**13.** బంతిలో విత్తన మోతాదు ........... ఎకరాకు ( ఎ )

ఎ) 800–1000 గ్రా॥ బి) 1200–1400 గ్రా॥

సి) 1400–1600 గ్రా॥ డి) 1000–1800 గ్రా॥

**14.** ‘అయోడిన్’ ఎక్కువగా ఉన్న కూరగాయ పంట.............. ( సి )

ఎ) వంగ బి) టమాట

సి) బెండ డి) చిక్కుడు

**15.** ఎండిన ఫ్రెంచిబీన్ గింజలను ............. అంటారు ( సి )

ఎ) బొబ్బర్లు బి) రెసిన్

సి) రాజ్‌మా డి) చిక్కుళ్ళు

**16.** అందమైన, నీడనిచ్చే, రోడ్ల పక్కన పెంచే చెట్లను గురించి తెలయచేయునది......... ( బి )

ఎ) ఫ్లోరికల్చర్ బి) ఆర్బోరికల్చర్

సి) లాండ్ స్కేపింగ్ డి) ప్లాంటేషన్ క్రాప్స్

**17.** జీవకంచెగా ఉపయోగించుటకు అనుకూలమైన మొక్క / పంట **( బి )**

ఎ) టేకు బి) కరొండా

సి) మందార డి) సిసాల్‌పినియా

**18.** కాఫీ, తేయాకు, రబ్బరు, మిరియాలు పంటలకు అనువైన నేలలు............ **( డి )**

ఎ) గుల్ల రాతి నేలలు బి) గరప నేలలు

సి) ఇసుక నేలలు డి) సేంద్రియ నేలలు

**19.** దానిమ్మ, నారింజ, బత్తాయి లాంటి పంటలకు ఉత్తమమైన నీటిపారుదల పద్ధతి **( సి )**

ఎ) మడి పద్ధతి బి) చాళ్ళ పద్ధతి

సి) డబుల్ రింగు పద్ధతి డి) చతురస్ర పద్ధతి

**20.** విత్తనం లేని మామిడి రకంగా పరిగణించేది **( ఎ )**

ఎ) సింధు బి) తోతాపరి

సి) మల్లిక డి) కీసర్

**21.** పాఠకుని స్థానిక పరిస్థితులకు అవసరమైన అతి ఎక్కువ సమాచారాన్ని అందించే వ్యవసాయ సమాచార ప్రచురణ **( ఎ )**

ఎ) బుల్లెటిన్ బి) మడత పత్రాలు

సి) వాల్ న్యూస్ పేపర్ డి) పోస్టర్

22. క్రింది వాటిలో దేనిని ఇంటర్‌నెట్ పేజీ ఓపెన్ చేసే అడ్రస్ అంటారు ( సి )

ఎ) **WWW**

బి) **HTTP**

సి) **URL**

డి) **MICR**

**23.** విస్తరణ (Extension) అనే పదము ఏ భాష నుండి ఉద్భవించింది **( బి )**

ఎ) గ్రీక్ బి) లాటిన్

సి) ఫ్రెంచ్ డి) రోమన్

**24.** సర్వేలు మరియు స్కోర్ కార్డ్లు తప్పనిసరిగా అవసరమయిన మూల్యంకన విధానం ( సి )

ఎ) స్వతహాగా సరి చూసుకొనే మూల్యాంకనము
బి) విస్తరణ చదువులు
సి) తమంతట తామే మూల్యాంకనము చేయడం
డి) శాస్త్రీయ పరిశోధన

**25.** "మజ్‌దూర్ మంజిల్"గా పిలవబడ్డ గ్రామీణాభివృద్ధి పథకం ఏది ( ఎ )

ఎ) నీలో ఖేరి
బి) ఎటావా ప్రాజెక్ట్
సి) ఫిర్కా
డి) మార్తాండమ్

**26.** సంకర జాతి పశువుల ఉత్పత్తి కార్యక్రమము ....................పథకము ద్వారా చేపట్టారు ( సి )

ఎ) శ్రీనిఖేతన్
బి) మార్తాండమ్
సి) సేవాగ్రామ్
డి) గుర్‌గావ్

**27.** తరగతిలో బోదించే ఉపాధ్యాయుని యొక్క ముఖ్య ఉద్దేశ్యము యువకులకు అభివృద్ధి మార్గాలను తెలియపరచడం అయితే అది .......................... ( ఎ )

ఎ) నియత విద్య
బి) విస్తరణ విద్య
సి) అనియత విద్య
డి) విద్య

**28.** గ్రామం యొక్క స్వభావాన్ని తెలియజేసేది ఏది? ( ఎ )

ఎ) సాంఘీక ఏర్పాటు
బి) సాంస్కృతిక ఏర్పాటు
సి) ప్రాంతీయ ఆచారాలు
డి) రాజకీయ పార్టీ

**29.** వరి పంటలో గడ్డి, తుంగ మరియు వెడల్పాటి ఆకు గల కలుపు ఎక్కువగా వున్నప్పుడు వాడవలసిన కలుపు మందు ( సి )

ఎ) బ్యూటాక్లోర్
బి) ప్రిటిలా క్లోర్
సి) బ్యూటాక్లోర్ మరియు 2, 4 -D ఇథైల్ ఎస్టర్
డి) 2, 4–D సోడియం సాల్ట్

**30.** జొన్న పంట విత్తే దూరం ( బి )

ఎ) 60 × 20 cm
బి) 45 × 15 cm
సి) 30 × 10 cm
డి) 20 × 20 cm

**31.** ప్రత్తి మరియు కంది పైర్లలో అంతర పంటగా వేసుకోవడానికి అనువయిన సోయాచిక్కుడు రకం ( సి )

ఎ) JS-335
బి) MACS-58
సి) LSB-1
డి) PK-1029

**32.** ప్రత్తిలో చెత్త అంశాన్ని దేనితో కొలుస్తారు ( బి )

ఎ) ఫైబ్రోగ్రామ్ బి) స్టీలోమీటరు

సి) కలరీమీటర్ డి) షెర్లీ ఎనలైజర్

**33.** మనదేశంలో బిటి ప్రత్తిని ఏ సంవత్సరంలో విడుదల చేసారు ( డి )

ఎ) 1996 బి) 1999

సి) 2001 డి) 2002

**34.** ముదురు వరి నారు నాటేటప్పుడు వేసుకోవలసిన నత్రజని మోతాదు ( సి )

ఎ) సిఫారసు మేరకు బి) సిఫారసు కంటే 75% అధికం

సి) సిఫారసు కంటే 25% అధికం డి) సిఫారసు కంటే 50% అధికం

**35.** ఈ క్రింది వాటిలో కాబూలీ రకం కానిది ( సి )

ఎ) ICCV-2 బి) పూలే 93311

సి) అన్నిగిరి డి) శ్వేత

**36.** నీటిలోను మరియు పశువుల కొట్టం నుండి వచ్చు నీటిలో బాగా పెరిగే పశుగ్రాసం ( బి )

ఎ) గినియా గడ్డి బి) ప్యారా గడ్డి

సి) స్టైలో గడ్డి డి) నేపియర్ గడ్డి

**37.** ఈ క్రింది పైర్లకు నత్రజని కంటే భాస్వరం అధికంగా వేయాలి ( సి )

ఎ) తృణ ధాన్యాలు బి) కూరగాయలు

సి) అపరాలు డి) పండ్ల మొక్కలు

**38.** ఈ ఆవరణం పై భాగంలోని ఉష్ణోగ్రత భూమి దగ్గరలో గల ఉష్ణోగ్రతకు దగ్గరగా ఉండును ( ఎ )

ఎ) స్ట్రాటో బి) మీసో

సి) ట్రోపో డి) ఐనో

**39.** ఈ క్రింది పంటలను వాటి కనిష్ట ఉష్ణోగ్రతతో జతపరచండి ( డి )

1) వరి ఎ) 21 $^0$C

2) చెఱకు బి) 4 $^0$C

3) గోధుమ సి) 10 $^0$C

4) జొన్న డి) 18 $^0$C

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

సి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ డి) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**40.** ఈ క్రింది పంటలను నాటే పద్ధతిలో వేసుకోవచ్చు ( ఎ )

ఎ) వరి, సజ్జ, రాగి, పొగాకు, మిరప
బి) వరి, రాగి, పొగాకు, మిరప, దనియాలు
సి) వరి, సజ్జ, రాగి, మిరప, మొక్కజొన్న
డి) వరి, రాగి, మిరప, పెసర, దనియాలు

**41.** ప్రత్తి, చెరకు మరియు మిరప పంటలలో స్వతంత్రంగా జీవిస్తూ నత్రజని స్థిరికరించే సూక్ష్మజీవులు ( బి )

ఎ) అజోస్పైరిల్లమ్, క్లాస్ట్రీడియం, బిజిఎ
బి) అజటోబాక్టర్, బిజిఎ, క్లాస్ట్రీడియం
సి) అజోస్పైరిల్లమ్, అజటోబాక్టర్, బిజిఎ
డి) అజోస్పైరిల్లమ్, అజటోబాక్టర్, క్లాస్ట్రీడియం

**42.** ఈ క్రింది కలుపు మొక్కలను వాటిని ఆశించే పురుగులతో జతపరచండి ( డి )

1) నాగజెముడు — i) క్రైటోబెగాన్ సింగులారిస్

2) గుర్రపు డెక్క — ii) పొలుసు పురుగు

3) సాల్వేనియా — iii) జైగోగ్రామా బైకొలరేటా

4) పార్థీనియం — iv) నియోకేటినా ఐకార్నియా

ఎ) 1-iii, 2-ii, 3-i, 4-iv
బి) 1-i, 2-iv, 3-iii, 4-ii
సి) 1-iii, 2-iv, 3-ii, 4-i
డి) 1-ii, 2-iv, 3-i, 4-iii

**43.** మొక్కజొన్న 80 × 40 సెం.మీ. దూరంలో విత్తినచో చదరపు మీటరులో ఉండే మొక్కల సంఖ్య ( డి )

ఎ) 31
బి) 3125
సి) 312
డి) 3

**44.** నల్ల నేలలో వర్షపాతం తక్కువగా ఉన్నప్పుడు ఈ పద్ధతులు పాటించాలి ( సి )

i) మొక్కలను పలుచన చేయడం
ii) మిశ్రమ పంటలు వేసినప్పుడు కుసుమ, వేరుశనగ వుంచి జొన్న తీసివేయడం
iii) ధూళి మల్చిని తయారు చేయడం
iv) జొన్న పంటను కోసి పిలక పంటగా మార్చడం

ఎ) i, iii, iv
బి) i, ii, iv
సి) i, ii, iii
డి) ii, iii, iv

**45.** పొగాకు నుండి తీసిన ఈ జీవరసాయనాన్ని పురుగుమందుగా వాడుతారు ( సి )

ఎ) నికోటిన్
బి) సొలెనిసాల్
సి) నికోటిన్ సల్ఫేట్
డి) పొగాకు నూనె

**46.** ప్రత్తి గింజలోని నూనె శాతం ( బి )

ఎ) 10 నుండి 15
బి) 15 నుండి 25
సి) 25 నుండి 35
డి) 40 నుండి 42

**47.** ప్రత్తిలో పూత మరియు పింద రాలడాన్ని అరికట్టడానికి ఏ సూక్ష్మ ధాతువును పిచికారి చేయాలి ( సి )

ఎ) ఇనుము బి) జింక్

సి) బోరాన్ డి) మెగ్నీషియం

**48.** అధిక నూనె దిగుబడిని ఇచ్చే పంట ( సి )

ఎ) వేరుశనగ బి) ఆముదం

సి) నువ్వులు డి) కుసుమ

**49.** మొత్తం ఉత్పత్తి ఉన్నత స్థితికి చేరుకునే దశ ( బి )

ఎ) మొదటి బి) రెండవ

సి) మూడవ డి) నాలుగు

**50.** స్థిర వ్యయంకు ఉదాహరణ ( డి )

ఎ) ఎరువుల ఖర్చు బి) కూలీల ఖర్చు

సి) పురుగు మందుల ఖర్చు డి) శాశ్వత సిబ్బంది జీత భత్యాలు

**51.** సహకార వ్యవస్థలో ఒక వ్యక్తికి ఒకే ఓటు గురించి తెలియచేసే సహకార సూత్రం ( సి )

ఎ) ప్రిన్సిపల్ ఆఫ్ ఓపెన్ అండ్ వాలంటరీ అసోసియేషన్ బి) ప్రిన్సిపల్ ఆఫ్ సర్వీసు

సి) ప్రిన్సిపల్ ఆఫ్ డెమోక్రెటిక్ ఆర్గనైజేషన్ డి) ప్రిన్సిపల్ ఆఫ్ పబ్లిసిటి

**52.** దీర్ఘకాలిక ఋణముకు ఉదాహరణ ( ఎ )

ఎ) ట్రాక్టర్ ఋణం బి) పంట ఋణం

సి) రొటోవేటర్ ఋణం డి) స్ప్రింక్లర్ సెట్ ఋణం

**53.** ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ప్రారంభించిన సంవత్సరం ( సి )

ఎ) 2014 బి) 2015

సి) 2016 డి) 2017

**54.** ఈ క్రింది వాటిలో సల్ఫర్ ఫంగిసైడ్ కానిది ( సి )

ఎ) జినేబ్ బి) థైరామ్

సి) మాంకొజెబ్ డి) బ్లైటాక్స్

**55.** అరటిలో గుబురు తల తెగులు ఈ క్రింది కీటకం ద్వారా వ్యాప్తి చెందుతుంది ( డి )

ఎ) తామర పురుగులు బి) పచ్చదోమ

సి) తెల్లదోమ డి) పేనుబంక

**56.** జొన్న పుష్పించే దశలో ఆశించే తెగులు ( డి )

ఎ) కాటుక తెగులు బి) బంక తెగులు

సి) కుంకుమ తెగులు డి) బూజు తెగులు

**57.** వరిలో బాక్టీరియా ఎండు తెగులు నివారణకు వాడునది ( సి )

ఎ) మాంకొజెబ్ బి) బెనొమిల్

సి) స్ట్రెప్టొమైసిన్ డి) కార్బోఫ్యూరాన్

**58.** నిమ్మలో మొక్క చనిపోయే ముందు పూత ఎక్కువగా పూసి, కాయలు కోతకు రాకముందే మొక్క చనిపోవుట ఏ తెగులు లక్షణము ( ఎ )

ఎ) వేరుకుళ్ళు / బంక తెగులు బి) గజ్జి తెగులు

సి) కొమ్మ ఎండు తెగులు డి) కాయ కుళ్ళు తెగులు

**59.** ఈ క్రింది జీవులకు కణకవచం ఉండదు, కేవలం కణకవచపు పొరని కల్గి ఉంటాయి ( డి )

ఎ) బాక్టీరియా బి) శిలీంధ్రం

సి) వైరస్ డి) మైకోప్లాస్మా

**60.** యాస్టిలాజనేల్స్ ప్రజాతికి చెందిన శిలీంధ్రాల వలన ........ తెగులు ఆశిస్తుంది ( సి )

ఎ) బూడిద తెగులు బి) త్రుప్పు తెగులు

సి) కాటుక తెగులు డి) డౌనిమిల్డ్యు

**61.** నిమ్మలో గ్రీనింగ్ తెగులు కారకం ( డి )

ఎ) వైరస్ బి) బాక్టీరియా

సి) స్పైరోప్లాస్మా డి) మైకోప్లాస్మా

**62.** కూరగాయ నారుమళ్ళలో సర్వసాధారణంగా గమనించే తెగులు ( బి )

ఎ) ఎండు తెగులు బి) నాసుడు తెగులు

సి) ఆకుమాడు తెగులు డి) ఆకుమచ్చ తెగులు

**63.** నల్ల చౌడు నేలల్లో వినిమయ సోడియం శాతం = ................. ( డి )

ఎ) 0 బి) =15

సి) <15 డి) >15

**64.** "కాలిబాటలు / అల్లీస్" ను ఏ పురుగును నియంత్రించటానికి యాజమాన్య పద్ధతిగా ఉపయోగిస్తారు ( బి )

ఎ) కాండం తొలుచు పురుగు బి) సుడిదోమ

సి) పచ్చదోమ డి) ఆకుముడత పురుగు

**65.** కంది పంటలో "స్టెరిలిటి మొసాయిక్" వైరస్‌ను ఏ కీటకాలు వ్యాపింప చేస్తాయి ( సి )

ఎ) పేనుబంక | బి) తెల్లదోమ

సి) ఎర్రనల్లి | డి) కొమ్మనల్లి

**66.** ప్రత్తిలో గ్రుడ్డిపూలు ఏర్పడుట .............................. పురుగు ఆశించటం వలన జరుగుతుంది ( డి )

ఎ) శనగపచ్చ పురుగు | బి) పొగాకు లద్దె పురుగు

సి) ఆకుచుట్టు పురుగు | డి) గులాబిరంగు కాయ తొల్చు పురుగు

**67.** మిరపలో ............... పురుగులు ఆశించటం వలన ఆకులు పై వైపునకు ముడుచుకొని పోతాయి ( ఎ )

ఎ) తామర పురుగు | బి) ఎర్రనల్లి

సి) శనగపచ్చ పురుగు | డి) పేనుబంక

**68.** భారతదేశంలో మామిడిలో ..............................ఆశించడం వలన అమెరికా మరియు యూరప్ దేశాలు మన మామిడి పండ్లను ఎగుమతి చేసుకోవు ( బి )

ఎ) కాండం తొలుచు పురుగు | బి) టెంక పురుగు

సి) పిండి పురుగు | డి) తేనె మంచు పురుగులు

**69.** డ్రైఫ్రూట్స్‌ను ఎక్కువగా ఆశించే కీటకము ( సి )

ఎ) ఎరుపు రంగు పిండిపురుగు | బి) బియ్యం పురుగు

సి) రంపపు పళ్ళ పురుగు | డి) ఆల్‌మాండ్ మాత్

**70.** జొన్నలో ................ పురుగు నివారణకు విత్తన మోతాదును పెంచి విత్తుకుంటాం ( బి )

ఎ) కాండం తొలుచు పురుగు | బి) మొవ్వ ఈగ

సి) కంకి నల్లి | డి) ఎర్రనల్లి

**71.** "ట్రైకాప్ టెరా" క్రమానికి ఉదాహరణ ( బి )

ఎ) బట్టర్ ఫ్లై | బి) క్యాడిష్ ఫ్లై

సి) బొద్దింక | డి) మిడత

**72.** రూపవిక్రియలో "ఫ్రీ ప్యూపా" దశ గల క్రమము ( బి )

ఎ) లెపిడాప్టిరా | బి) థైసనోప్టెరా

సి) హెమిప్టిరా | డి) డిప్టెరా

**73.** "టార్సల్ సూత్రము" గల క్రమము ( సి )

ఎ) డిప్టెరా | బి) థైసనోప్టెరా

సి) కోలియోప్టెరా | డి) హెమిప్టెరా

**74.** ఆడబొద్దింకల్లో ................ఖండితాల ఉదర ఫలకాలు జననాశయాన్ని లేదా సంతానకోశాన్ని ఏర్పరుస్తాయి ( బి )

ఎ) 6, 7 బి) 8, 9

సి) 10, 11 డి) 5, 6

**75.** ఎకరానికి 4-5 లింగాకర్షణ బుట్టలను పెడితే సుమారుగా ఎంత శాతం పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు ( సి )

ఎ) 10 బి) 20

సి) 30 డి) 40

**76.** ఈ క్రింది వానిలో మగ కీటకాలు, ఆడ కీటకాలను ఆకర్షించటానికి ఫిరమోన్‌ను విడుదల చేస్తాయి ( సి )

ఎ) జిప్సిమాత్ బి) పట్టుపురుగు

సి) బోల్ వీవిల్ డి) తేనెటీగ

**77.** ఎలుకలను చంపే ఆక్యుట్ పాయిజన్‌కు ఉదాహరణ ( సి )

ఎ) బ్రోమోడయొలిన్ బి) మిథైల్ బ్రోమైడ్

సి) జింక్ ఫాస్ఫైడ్ డి) వార్‌ఫరిన్

**78.** ఒక సంస్థ తన ప్రచారంలో భాగంగా, వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని నిర్ణితకాల వ్యవధిలో ముద్రించి పంపిణీ చేసే సమాచార ప్రతులు ( ఎ )

ఎ) న్యూస్ లెటర్స్ బి) ఫోల్డర్

సి) సర్క్యులర్ డి) మెమోలు

**79.** అగ్ని ప్రమాదము జరిగే అవకాశము.......... గ్రీన్‌హౌస్‌లలో ఎక్కువ ( డి )

ఎ) గ్లాస్‌తో చేసినవి బి) ప్లాస్టిక్‌తో చేసినవి

సి) పాలీఎస్టర్స్‌తో చేసినవి డి) రిజిడ్ ప్యానల్‌వి

**80.** భూమికి చెల్లించే శిస్తు ........ వ్యయం ( డి )

ఎ) వాస్తవిక బి) చర

సి) ప్రత్యామ్నాయ డి) స్థిర

**81.** వేరుశనగలో నూనెశాతం పెంచటానికి .......... అవసరము (బి )

ఎ) నత్రజని బి) సల్ఫర్

సి) బోరాన్ డి) ఇనుము

**82.** క్రాంతి రకము ఏ పంటకు చెందినది ( ఎ )

ఎ) ఆముదము బి) వేరుశనగ

సి) కంది డి) పెసర

**83.** వనమహోత్సవమును ................సం॥లో ప్రారంభించారు ( సి )

ఎ) 1952 బి) 1958

సి) 1950 డి) 1980

**84.** ట్రాక్టరు బ్యాటరీ సరిగా పనిచేయుటకు కావలసిన విశిష్ట సాంద్రత ( బి )

ఎ) 1.01–1.51 బి) 1.26 – 1.27

సి) 1.52 – 2.02 డి) 0.53 – 1.03

**85.** మోల్డు బోర్డు నాగలి యొక్క అన్ని భాగములు ఈ క్రింద దాని పై బిగించబడును ( సి )

ఎ) బ్లేడు బి) మోల్డ్ బోర్డు

సి) ఫ్రాగ్ డి) ల్యాండ్‌సైడ్

**86.** అన్ని పంటల నూర్పుటకు ఉపయోగించు పవర్ త్రెషర్‌లో వాడు సిలిండరు ( సి )

ఎ) లూపు టైపు బి) యాంగిల్ బార్ టైపు

సి) రాస్ప్‌బార్ టైపు డి) హ్యామర్ మిల్ టైపు

**87.** ఒక పంట కాపునకు వచ్చుటకు కావలసిన మొత్తం నీరు ( బి )

ఎ) బేస్‌పిరియడ్ బి) డెల్టా

సి) సుంకము డి) క్యూమాక్స్

**88.** తక్కువ నీటితో ఎక్కువ పంట పండించు నీటి పారుదల పద్ధతి ( డి )

ఎ) బార్డర్ పద్ధతి బి) చాళ్ళ పద్ధతి

సి) స్ప్రింకులర్ పద్ధతి డి) డ్రిప్ పద్ధతి

**89.** 10 హెక్టార్లలో వరి పంటకు కావలసిన నీటి పరిమాణము ఎంత? నీటి లోతు = 5 సెం.మీ., నీటిపారుదల కాలము = 5 రోజులు మరియు పంపు రోజుకు పని చేయు కాలము = 5 గంటలు ( సి )

ఎ) 14 లీ / సె బి) 28 లీ / సె

సి) 56 లీ / సె డి) 2.8 లీ / సె

**90.** ఒక క్యూబిక్ పూట్‌కు సమానమైన నీటి పరిమాణము ( ఎ )

ఎ) 28.32 లీ బి) 27 లీ

సి) 900 లీ డి) 90 లీ

**91.** మొలకశాతం ఆధారంగా సరియైనది ( బి )

ఎ) వరి > మొక్కజొన్న > జొన్న > ప్రొద్దుతిరుగుడు

బి) సజ్జ > జొన్న > ఆముదం > పత్తి

సి) జొన్న > ఆముదం > ప్రత్తి > వరి

డి) ప్రొద్దుతిరుగుడు > మొక్కజొన్న > జొన్న > ప్రత్తి

**92.** క్రింది వానిలో అత్యధిక బాహ్య స్వచ్ఛత గల పంట ( డి )

ఎ) వేరుశనగ
బి) క్యారెట్

సి) జనుము
డి) వరి

**93.** పెరాక్సిడేజ్ పరీక్షలో స్పందించే రకాల్లో ద్రావణం ఏ రంగుకు మారును ( ఎ )

ఎ) ఎరుపుతో కూడిన గోధుమరంగు
బి) రంగులేని ద్రావణం

సి) కాషాయరంగు
డి) నలుపురంగు

**94.** పూ మొగ్గలకు ఏ రసాయనంతో పూత పూయుట ద్వారా బహుస్థితికాలను తయారుచేయవచ్చు ( ఎ )

ఎ) కౌమరిన్
బి) ఫార్మాల్డిహైడ్

సి) ఇథైల్ మీథేన్ సల్ఫోనేట్
డి) ఇథైల్ ఆల్కహాల్

**95.** చిలగడదుంపలో శాఖీయ ప్రత్యుత్పత్తికి ఉపయోగపడు మొగ్గలు ఏ భాగంలో ఉండును ( బి )

ఎ) కాండం
బి) వేరు

సి) పత్రం
డి) పుష్పాలు

**96.** రాబిట్ ఇయర్ అనునది ఏ పంటలో ఉత్పరివర్తనం ద్వారా సంభవించినది ( సి )

ఎ) గోధుమ
బి) ఓట్స్

సి) బఠాణి
డి) మినుము

**97.** ఫెరూలిక్ ఆమ్లం ఏ పంటకు చెందిన విత్తనాలలో సుప్తావస్థను కల్గిస్తుంది ( డి )

ఎ) వరి
బి) బార్లీ

సి) ఆముదం
డి) టమాట

**98.** పిండకోశంలో ఉండే కేంద్రకాల సంఖ్య ( సి )

ఎ) 4
బి) 6

సి) 8
డి) 10

99. The behaviour of the children ___ excellent ( b )

a) are b) was

c) has d) had

100. Four kilometres_____ a good distance to walk daily ( d )

a) are b) as

c) were d) is